



బెల్లారి సీతారాజేశ్వరరావు

పరాంకుశానికి క్రాస్ వర్డ్ పజిల్స్‌లో పన్నెండువేలు వచ్చాయని శర్మ చెప్పగానే అవాక్కయిపోయాను నోట మాట కూడా రాలేదు. దేనికయినా అదృష్టముండాలి కాబోలు. నేను గత ఎనిమిదేళ్ళుగా పజిల్స్ పట్టుకుని పాకులాడుతున్నాను. చివరి ప్రయిజుకూడ రాలేదు. పరాంకుశం మొదటి సారే లక్కీఛాన్సు కొట్టేశాడు.

సాయంత్రం ఆఫీసయిపోగానే గాంధీ నగరంలో అతడి గదికి వెళ్లాను. పరాంకుశం అప్పుడే కాలేజీనుంచి వచ్చికూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నాడు.

నేను విష్ చేశాను. పరాంకుశం బాక్స్ ఆఫీసు హీరోలా నవ్వాడు. వాడిఫోజు చూడగానే నాకు ఒళ్ళు మండిపోయింది. ధన దర్పం అప్పుడే వచ్చింది వాడిలో.

సుమిత్ర టీ యిచ్చింది.

"ఇంకా టీ ఏమిటమ్మా... మంచిపార్టీ యివ్వక. మానాడిలాగే యింక ప్రయిజులు కొట్టేస్తుంటాడు" నవ్వుతూనే అన్నాను. అందులోని ఈర్ష్య నాకే స్పష్టంగా అర్థమైంది.

"ఈ వెర్రిలోపడి వున్నది తగలేసుకోకుండా వుంటే చాలు" సుమిత్ర లోపలికెళ్ళిపోయింది. ఆ సంసారానికి సుమిత్రే ఇంజను. పరాంకుశం ఖాళీ బోగీలాంటివాడు.

"అది నిజమేలే... రేసుల్లో యింకా సంపాదించాలని ఎంతమంది పతనమయిపోలేదూ?" దీర్ఘంగా సాగదీశాను. పరాంకుశంకూడా ఆకోవలో చేరిపోతాడన్నది నాలోని ఈవిల్ ప్లజర్.

పరాంకుశానికి సంభాషణం రుచించలేదేమో... లేచాడు. డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర తల దువ్వుకున్నాడు. పౌడర్ రాసుకున్నాడు.

"ఎక్కడికయినా ప్రయాణమా ?..."

"అబ్బే... అలా బజార్లోకి... ఎంటర్ ది డ్రాగన్ ఆఖరిరోజు కదా... నువ్వు చూశావా?" అనడిగాడు చెప్పులేసుకుని.

"లేదు... నడు..." పరాంకుశం అనక పార్టీ యివ్వకపోయినా యిదయినా దక్కుతుంది,

## విమానాశ్రయం వెల ఎంత?

లండను హీత్రో విమానాశ్రయంలో పనిచేసే వారిలో 850 మంది సమ్మె చేయడంవల్ల ఎక్కడి పనులు అక్కడే స్థంభించి పోయాయట. సొంత విమానంలో వచ్చి ఆ విమానాశ్రయంలో విమానాన్ని దించిన ఒమాన్ దేశపు రాజుగారు ఓ మూడు గంటలు పాపిగ్గా తన విమానంలోనే కూర్చుని ఆనక చిరాకు పుట్టి ఆ విమానాశ్రయం లోని కంట్రోలు రూములోని అధికారులతో ఈ విమానాశ్రయాన్ని ఎంతకమ్ముతారో కాస్త త్వరగా చెప్పండి. కొనుక్కుని, నా పనివారిని పెట్టుకు సయినా నా విమానం దిగుతాను. ఎంతసేపిలా కూర్చునేది అన్నారట.

## ఖైదీల ఆశ్చర్యం!

చైనా దేశంలోని ఒక జైలులో ఒక ఖైదీ ఆ గదిలోని మిగతా యిద్దరితో సంబంధం లేకుండ వారగా కూర్చున్నారట. ఆ యిద్దరు ఖైదీ లలో ఒకతను తాను సింగ్‌సా అనే అతన్ని, అతని పక్షాన్ని ఎదిరించి నందువల్ల జైలుపాలై నట్లు చెప్పాడట. దానికా శ్రోత ఖైదీ ఆశ్చర్యం ప్రకటించి నేనూ సింగ్‌సాను ఎదిరించిన కారణాన్నే యిందులో పడ్డాను అన్నాడట. ఇద్దరూ ఆశ్చర్యం లోంచి తేరుకున్నాక ఆ మూడో అతని పక్కకు వెళ్ళి మీరెందుకు జైల్లో పడ్డట్టు అని అడిగితే ఆ సింగ్‌సాను నేనే అయినందు వల్ల అన్నాడట. దటీజ్ పాలసీ ఆఫ్ చైనా!!

# ఫెలో షైరి

## భార్యకు విషం పెట్టి చంపిన భర్త!

పోమలూరు కు చెందిన 42 ఏళ్ళ శివజ్ఞానం అనే ఓ స్కూలు మేస్టారు భార్య 35 ఏళ్ళ మరకతం కూడా బి. ఏ. బి.టి ప్యాసయి ఓ స్కూల్లో టీచరు పని చేస్తోందట ఆమెకు ఒళ్ళు బాగు లేదని ఆమె రాసిన శలవుచీటీ ఆమె భర్త ఆమె పని చేస్తున్న స్కూల్లో యిచ్చివచ్చాడట. ఆ రోజే ఆమె చనిపోయిందట. కడుపునొప్పి, గుండె నొప్పి వల్ల అకస్మాత్తుగా చనిపోయిందని ఆమె శవాన్ని పాతిపెట్టేశాడట ఆమె భర్త. యథావిధిగా కానీ ఆమె తండ్రి తన కూతురుకు అటువంటి జబ్బులు లేవని, కొన్నాళ్ళుగా ఆదంపతులమధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోందని, అల్లుడు తన కూతుర్ని చంపేసుంటాడని తన అనుమాన మని పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు శవాన్ని త్రవ్వి బయటకు తీసి, పరీక్షకు పంపితే ఆమె మరణం విషప్రయోగం వల్లనని తేలిందట. మరకతం ఒంటి మీద కొన్ని పొడల వంటి మచ్చలున్నాయట. ఈ మచ్చలు, ఆమె పక్కన ఆమె భర్త వేరే పెళ్ళి చేసుకోవాలని మరకతాన్ని తొలగించినా వదుల్చుకోవాలని కొన్నాళ్ళుగా తీవ్ర యత్నం చేస్తూ చివరికి క్రియ కొచ్చినట్లు పోలీసు కను గొన్నారట.

## భూమిలోకి దిగిపోతున్న బ్యాంగ్ కాక్!

యాభై లక్షల జనాభా వున్న బ్యాంగ్‌కాక్ నగరం కొంచెం కొంచెంగా భూమిలోకి కృంగి పోతోందట. అత్యద్భుతమైన యీ నగరాన్నికాపాడ్డ మెలా అని ఆ నగర అధికారులు కృంగిపోతున్నారట.

## గ్యాస్ పొయ్యిలవల్ల రోగాలు!

గ్యాసు పొయ్యిలువున్న యిళ్ళల్లోని పసిపిల్లలకు శ్వాసకు, ముక్కుకు, ఊపిరితిత్తులకు సంబంధించిన రోగాలు వస్తాయని, వస్తూనే వుంటాయని బ్రిటిష్ మెడికల్ జర్నలు వివరించిందట.

## తుమ్ముల వాయువు!

భాష్పవాయు ప్రయోగానికి కూడా అల్లరి దారులు లొంగటం లేదని దక్షిణ ఆఫ్రికా ఓ కొత్త వాయువు కని పెట్టిందట. ఈ వాయువు ప్రయోగం వల్ల విపరీతమైన తుమ్ములొస్తాయట ఎడతెగని తుమ్ములు వచ్చినందువల్ల దైదలు కున్న పనికి అంతరాయం కదా!

---

అఖరి రోజయినా బాక్సు నిండుగానే వుంది. సినిమా యింకా ప్రారంభం కాలేదు. వెస్టర్న్ మ్యూజిక్ వస్తోంది. నా దృష్టి కలర్స్‌మీద వుంది.

పరాంకుశం చెయ్యినొక్కి "పర్స్ దొరికిందోయ్..." అని చెప్పాడు.

నా మనస్సు వుడికిపోయింది. ఇలాంటి అదృష్టం ఒక్కటీ పట్టదేమిటి నాకు? పరాంకుశానికి శుక్రదశ పట్టినట్లుంది. "ఎంతుందేమిటి?..."అసూయగాలడిగాను.

"దాదాపు మూడు వందలు."

చటుక్కున నా మనస్సులో మెరుపు మెరిసింది. వెనకరోలో కూర్చున్న ఆరుమ్మగం బయటికి వెళుతున్నాడు. వాడూ నా ఫ్రెండే ఆరుమ్మగాన్ని పిలిచి చెప్పాను.

"ఫిఫ్టీ...ఫిఫ్టీ" అన్నాడు ఆరుమ్మగం.

తలూపి సిగరెట్ రెండు దమ్ముల్లో వూదేసి హాల్లోకి వచ్చాను. ట్రయిలర్ జరుగుతోంది. అయిదు నిముషాలు పోయాకా ఆరుమ్మగం..."సార్ పర్స్ క్రింద పడింది ... ఎవరయినా చూశారా" అంటూ అడుగు తున్నాడు. ఆ సంభాషణం మాకూ వినిపించింది.

"పర్స్ ఆరుమ్మగానిదేమో ..."

## భస్మాసుర

పరాంకుశంతో నెమ్మదిగా అన్నాను.

"మరి యిందాకట్నుంచి వూరుకున్నా డేం ?"

"వెతుక్కుంటున్నాడేమో ... యిచ్చెయ్ పరాంకుశం ... అన్యాయం సొమ్ము అచ్చిరాదు. పాపం ఎంతబాధపడుతున్నాడో" అన్నాను మెహర్బానీగా.

"ఇచ్చేయనా ? సరే ... నువ్వు చెప్పాకా కాదంటానా ?"

ఆరుమ్మగాన్ని పిలిచి పరాంకుశం పర్స్ యిచ్చేశాడు.

సినిమా అయిపోగానే యిద్దరం బయటికి వచ్చాం. దిల్‌కుష్ డ్రింక్స్ దగ్గరకొచ్చేసరికి వాన ప్రారంభించింది.

"పదు లోపలకెళదాం" నువ్వు పార్టీ అడ్వాన్స్‌గా యిస్తున్నావు మాట.

"మరోసారి చూద్దాం ?"

"ఇవ్వనని చెప్పరాదూ ?"

"అబ్బే ప్రస్తుతం డబ్బులేదు. నువ్వు అప్పు పెడితే తర్వాత యిస్తాను."

"సరే...పదు"

కూల్డ్ బీర్ త్రాగి యిద్దరం లేచాం. బేరర్ బిల్లు తీసుకువచ్చాడు. నేను జేబులో చెయ్యి పెట్టాను ! షాక్ ...పర్స్ లేదు ... చెమటలు పట్టేసయ్.

"ఏమిటి వెతుకుతున్నావ్ ?"

చెప్పాను.

"ఇందాకా సినిమాహాల్లో దొరికింది నీ పర్సే. నిన్ను ఏడిపించి యిచ్చేదా మను కున్నాను. కాని నువ్వు యింతలో పథకం వేసుకొచ్చావ్ యిచ్చేశాను. సో యు ఆర్ ది విన్నర్ అండ్ లూజర్."

పరాంకుశం బిల్లు చెల్లించేశాడు.

నేను అక్కడ వుండలేక రిక్షాలో యింటికి బయలుదేరాను. జరిగిన పరాభవం నన్ను కాల్చివేస్తున్నది. గాంధీనగర్ సెంటర్లోని కిళ్లీబడ్డీ దగ్గర ఆరుమ్మగం కనిపించి రిక్షా ఆపాడు. "నీ నాటకం సూటయ్యాక రెండు గురూ భలే ప్లాన్ చేశావ్ ? రేపు పార్టీ చేసుకుందామా ?" అన్నాడు డబ్బు యిచ్చి.

పోర్షను రాని నటుడిలా పెర్రిగా నవ్వు రిక్షా పోనీయమన్నాను.

పరాంకుశాన్ని దెబ్బ కొడదామని నేనే తిన్నాను.